# ఎన్నికల ప్రచారంలో అభ్యర్థుల కుటుంబ సభ్యులు

కడప, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : కడప జిల్లాలో ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థుల తరఫున భార్యలు, కుమార్తెలు, కోడళ్ళు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లాలో ముందు ఎన్నడూ లేని విధంగా ఈ దఫానా అభ్యర్థుల కుటుంబాల్లోని మహిళలు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. పొద్దుటూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్. వరదరాజులరెడ్డి కుమార్తె అనురాధ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. టిడిపి అభ్యర్థి ఎం.లింగారెడ్డి భార్య శ్రీపసన్నారెడ్డి, మరదలు మాలతి ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారు. అలాగే ప్రజారాజ్యం పార్టీ మురళీధర్ రెడ్డి భార్య ఉమామహేశ్వరి ప్రచారంలో ఉన్నారు. అలాగే జమ్మలమడుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి భార్య అరుణ, టిడిపి అభ్యర్థి పి. రామసుబ్బారెడ్డి భార్య ఇందిర, ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి నాగేంద్ర భార్య మాదవి, అమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరాశివారెడ్డి భార్య రాజేశ్వరీ, టిడిపి అభ్యర్థి గుత్తా నర్సింహారెడ్డి భార్య సరళమ్మ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. వీరంతా తమ భర్తలు ఒక ప్రాంతంలో తిరుగుతుండగా మరో ప్రాంతంలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులతోపాటు వారి కుటుంబీకులు కూడా ఎన్నికల ప్రచారంలో నువ్వానేనా అనే చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో చోటు చేసుకున్న అభ్యర్థుల సతీమణుల ప్రచారంపై జిల్లా వ్యాప్తంగా జోరుగా చర్చ సాగుతోంది.

# కాంగ్రెస్‌ను ఓడించడమే ధ్యేయం

రంగారెడ్డి, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, తాండూరు అభ్యర్థి మహేందర్ రెడ్డి జోస్యంచెప్పారు. గురువారం ఆయన విలేకరలుతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తెలంగాణ ప్రాంతంలో ఉన్న భూములన్నీ అమ్మితన సొంత ఆస్తులను పెంచుకుంటున్నారని ఆరోపించారు. 9 ఏళ్ల టీడీపీ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని, ఇప్పుడా ఛాయలు కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, చివరకు మండల, గ్రామస్థాయి నాయకులు కూడా కాంట్రాక్టులు కోసం పార్టీలో ఉంటున్నారని, ప్రతి ఒక్కరికి పర్సంటేజీలు అందుతున్నాని అన్నారు. కొత్తగా వచ్చిన ప్రజారాజ్యం పార్టీ వల్ల పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని, ఆపార్టీకి ఓట్లు, సీట్లు రావన్నారు. సినిగ్లామర్ కు జనం వస్తారని, ఓట్లు మాత్రం వేయరన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేస్తే పార్టీ గెలుపు సాధ్యమని, ఈసారి జిల్లాల్లో కాంగ్రెస్‌కు ఒకటి, రెండు సీట్లు మాత్రమే వస్తాయని ఆయన జోస్యం చెప్పారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ అభ్యున్నతికి కృషిచేయాలని, పార్టీలో ప్రతి ఒక్కరికి ప్రాధాన్యముంటుందన్నారు.

# ఉత్సవాలకు ముస్తాబైన భద్రాద్రి

ఖమ్మం, ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : ఏప్రిల్ 2 దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణహోత్సవ ఏర్పాట్లు దాదాపు పూర్తి అయ్యాయి. ఈ నెల 4న జరుగనున్న శ్రీ రామనవమి ఉత్సవాలకు కళ్యాణ మండప ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడింది. దేశం నలుమూలల నుంచి ఈ ఉత్సవాలకు విచ్చేయు భక్తులకు స్వాగతం పలికేందుకు స్వాగత ద్వారాలు, చలువ పందిళ్ళ ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాదాపు 2లక్షలకుపైగా భక్తులు ఈ ఉత్సవాలను తిలకించటానికి రానున్నట్లు అంచనాతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 20వేల మంది సామాన్య భక్తులకు తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేయటానికి విస్తా కాంప్లెక్స్, గోదావరి ఘాట్ , మార్కెట్ యార్డ్‌లలో తాత్కాలిక వసతి సౌకర్యాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. శిల్ప కళాశోభితమైన కళ్యాణ మండపం ప్రాంగణాన్ని చలువ పందిళ్ళతో అందంగా అలంకరించి ఈ ఏడాది సాంప్రదాయ బద్ధంగా లోక కళ్యాణార్థం జరుగు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని మామిడి తోరణాలతోను, స్వాగత ద్వారాల వద్ద అరటిచెట్లను అమర్చి పండుగ వాతావరణం కనిపించేలా తీర్చి దిద్దుతున్నట్లు ఆలయ ఈ.ఓ రామచంద్రమోహన్ తెలిపారు. రూ.30, రూ.50, రూ.100, రూ.200, రూ. 300 ప్రవేశ రుసుముతో కళ్యాణ మండప ప్రాంగణంలో భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించటానికి వీలుగా సెక్టార్లుగా విభజించి ఏర్పాట్లు చేస్తున్నారు. మరో 20వేల మందికి ఉచిత ప్రవేశం ద్వారా స్వామివారి కళ్యాణానికి అవకాశం కల్పిస్తున్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులందరూ తిలకించటానికి వీలుగా కళ్యాణ ప్రాంగణం, ప్రధాన ఆలయ దర్శన క్యూలైన్లలో, డార్మిటరీ హాల్స్‌లో 70 సిసి టివిలు అమరుస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక అన్ని టివి ఛానళ్ళలోనూ ప్రసారం చేసేందుకు శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్‌విబిసి) ద్వారా వీలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులకు సరఫరా చేసేందుకు 2లక్షల 50వేల లడ్డూలను తయారు చేస్తున్నారు. కళ్యాణ ప్రాంగణంలో ప్రతి సెక్టారుకు రక్షిత మంచినీటి సదుపాయం తోపాటు కళ్యాణం రోజున ఉచితంగా మంచినీటి సదుపాయం, కళ్యాణం రోజున మంచినీటి ప్యాకెట్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ వారు పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# టీసీఎస్‌లో మరిన్ని ఉద్యోగాలు ఫట్!

వాషింగ్టన్, ఏప్రిల్ 2 : అమెరికా ఆటోమొబైల్ దిగ్గజాలు జనరల్ మోటర్స్, క్రిస్లర్ లు దివాళా అందుకు చేరడం మన దేశంలోని ఆటో కాంపొనెంట్ కంపెనీలను, టి.సి.ఎస్. లాంటి బడా సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఆందోళనకు గురి చేస్తోంది. ఒకవేళ జనరల్ మోటర్స్, క్రిస్లర్లు దివాళా తీస్తే దాదాపు 5వేల కోట్ల రూపాయల మేర ఆర్డర్లను ఈ కంపెనీలు కోల్పోవచ్చని తెలుస్తోంది. పరిస్థితిని గమనించిన ఢిల్లీకి చెందిన కొన్ని ఆటో కాంపొనెంట్ కంపెనీలు ఇప్పటికే ఉత్పత్తిని తగ్గించాయి. ఆర్థిక మాంద్యం కారణంగా ఇప్పటికే రిక్రూట్‌మెంట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించిన సాఫ్ట్‌వేర్ మేజర్ టి.సి.ఎస్ జనరల్ మోటర్స్ దివాళా తీస్తే మరిన్ని జాబ్‌కట్స్‌కు పాల్పడ వచ్చని భావిస్తున్నారు.

# గాంధీజీ కలలు కన్నస్వరాజ్యని స్థాపిస్తాం

## ఉప్పల్ నియోజకవర్గ పీఆర్పీ అభ్యర్థి నరేందర్

ఉప్పల్ ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ విలేఖరి) :తమ పార్టీ ప్రజల గుండెల్లోంచి వచ్చిన ప్రత్యేకమైన పార్టీ అని ఎవ్వరూ తమకు పోటీ కాదని ప్రజారాజ్యం పార్టీ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి అమిరిశెట్టి నరేందర్ అన్నారు. ఆ పార్టీ ఉప్పల్ నియోజకవర్గంలో పాగా వేయ్యటం కచ్చితమని తమ పార్టీ కార్యాలయాన్నికి వస్తున్న యూత్ మహిళలు చూసి చెప్పోచ్చు అని అయన తేలియజేశారు. రాష్ట్రన్ని ఇప్పటి వరకు పాలంచిన కాంగ్రెస్, టిడిపి లు ప్రజలకు ఒరగబెట్టిం దేమి లేదన్నారు. సమస్యల పరిష్కరించడంలో వారు విఫలమైనారని అన్నారు. ఒక్క సారి తనకి అవకాశం ఇస్తే ఉప్పల్‌ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిదుతామని ఏటువంటి సమస్యలు లేకుండా రైతులకు తోడుండే విధంగా ముందుకు సాగుతానని ఉప్పల్ లో ప్రతి యేటా 20,000 మందికి ఉద్యోగ అవకాశాలు, వేయ్యి రోజుల్లో పది లక్షల ఉద్యోగాలు ప్రసావానికి ముందుకు ముంచే గర్భవతులకు నెలనెలా వేయి రూపాయల



సాయం,కాప్రా, చర్లపల్లి, కుషాయిగూడ, నాచారం, హబ్సీగూడ, రామంతాపూర్, ఉప్పల్ నియోజక వర్గంలో అభివృ ద్ధికి నిరంతర కృషి , ప్రాంతాల వారి సమ స్యల గుర్తింపు, పరిష్కారం కోసం ప్రత్యేక విభాగాల ఏర్పాటు, గాంధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపన, ఇలా ఎనో సమస్యలు తమ సమస్యగా భావించి తీర్చిదిద్దుతా మని ప్రజల అభ్యునతకి పటు పడుతామని ఆయన తేలియ జేశారు. మన సమాజం అసమానతలతో కూడుకున్న దని ఎనభైశాతం హోదా గాని సమాన అవకాశాలు గాని దక్కనీయని చరిత్ర మనది సామజిక అర్థిక రాజకీయ సంస్కృతిక రంగాలలో అణిచివేయుటకు గురువౌతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళ అగ్రవర్ణల పేదలకు జరుగుతున్న అన్యాయన్ని ఎండగట్టేం దుకే చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారని ఆయన తేలియచేశారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి తన గెలుపు తధ్యం అని ధీమా వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తమ విజయాన్ని కోరుకుంటు న్నారని ఆయన తేలియజేశారు.

# నన్ను గెలిపించండి మీ సేవచేస్థా : కొండేటి శ్రీధర్

వరంగల్, వర్ధన్నపేట డివిజన్ ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్ విలేకరి) : వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండేటి. శ్రీధర్ అభ్యర్థిత్వాన్ని శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. కొండేటి శ్రీధర్(37) 1991 నుంచి 1998 వరకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా పనిచేశారు. 2001 సంవత్సరంలో వర్ధన్నపేట సర్పంచ్‌గా 2513 అత్యధిగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆయన తల్లిదండ్రులు వెంకటయ్య, ఎలమ్మ, భార్యఎలిషా కుమారులు శ్రీకాంత్, విక్రాంత్ కుమార్తె శిరీష మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**నిర్వహించిన పదవులు :**

2003-04 జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా, 2004-05 ప్రదాన కార్యదర్శి పనిచేశారు. 2002 సంవత్సరం నుంచి లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత వైద్య, నేత్ర, ఆరోగ్య శిభిరాలు, రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొంటూ 2006 నుంచి నియోజకవర్గ దళిత స్వచ్ఛంద సేవా అధ్యక్షులుగా సామాజికా సేవలో పాల్గొంటూ ప్రజలకు అందుబాటు లో ఉన్నారు. 2006 సంవత్సరం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ కో కన్వీనర్ ఆర్.డి.ఎస్ బండారి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి బక్కా జడ్సన్‌తో పాటు పలువురు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన వరంగల్ నగర మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు ఆశీస్సులతో కొండేటి శ్రీధర్ అనూహ్యంగా టికెట్టు దక్కించుకున్నారు. గతంలో వర్ధన్నపేటలోని వరదరాజేశ్వర్‌రావు పెట్రోల్‌పంపులో పని చేసిన శ్రీధర్ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ అభ్యర్థిగా ఎంపికయ్యరు. 1985-1989, 1994 లో ఎర్రబెల్లి వరదరాజేశ్వ ర్‌రావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి అడుగడుగునా నీరాజనాలు

ఉప్పల్ ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ విలేఖరి) : ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారు రాజిరెడ్డి ప్రచారంలో భాగంగా రామాంతపూర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన గురువారం వెంకట్‌రెడ్డినగర్, శ్రీనివాసపురం, మధురనగర్, గణేశ్‌నగర్, వాసవీనగర్ తదితర కాలనీలో ఆయన పర్యటించారు. జనం ఆయనకు బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే తన విజయానికి దోహదపడతాయని ఆయన తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖాలు చేసిన కైలాష్‌పతిగూడ్, మల్లికార్జున్ గౌడ్, తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.

సర్వే ఆఫ్ ఇండియా ఉప్పల్, రామంతాపూర్ ప్రాంతలనుండి 200 మంది కార్యకర్తలతో ఆయనకు మద్దతు తెలిపారు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను రైతులని మహిళలని పట్టించుకునే ప్రభుత్వం మాదేనని ఆరోగ్యశ్రీ పథకం కింద ఎంతో మంది లబ్ది పొందుతున్నా రని ఆయన అన్నారు. ఆదర్శవంతంగా తీర్చిదిద్దలని నియోజకవర్గన్ని అన్ని నియోజకవర్గలలో కల్ల ఉత్తమ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతా నని ఆయన అన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చేసిన ముఖ్యమం త్రి డా॥ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి తిరిగి పట్టాం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రజాసంక్షేమాలే తమ గెలుపుకు కారణమౌతయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివరెడ్డి, పిసిసి సభ్యులు గిరి సంతోష్ రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు దుబ్బా నర్సింహారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి , మాజీ ఫోర్ లీడర్ కంది ఆగిరెడ్డి, నీలంరెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బజారు మురళీగౌడ్,కాప్రా సర్కిల్ యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు నెమలి సురేష్, మైనార్టీ నాయకులు జావీద్, అజ్మిత్ బాబా ,కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అమోఘ ప్రగతి

శ్రీకాకుళం, ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : గడచిన ఐదేళ్ళలో ఎనలేని అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపించానని రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. 20 ఏళ్ళ తెలుగుదేశం పాలనలో నియోజకవర్గం భ్రష్టుపట్టిపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక రూరల్ మండల పరిధిలోని పొన్నాం, బట్టేరు, నైరా, అలికాం, శిలగాంసింగ్ వలస తదితర పంచాయితీల్లో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఆమోగ ప్రగతి సాధించామని చెప్పారు. 2004లో ఎమ్మెల్యేగా తనను గెలిపించినందుకు గ్రామస్థాయిలో అవసరమైన అభివృద్ధిని చేశానని గుర్తుచేశారు. అంతేకాకుండా మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి అభివృధ్ధికి తనవంతు కృషి చేశానని స్పష్టం చేశారు. నియోజకవర్గ రైతుల చిరకాలవాంఛ అయిన వంశధార ప్రాజెక్టును రైతులకు అందించి 2007 నుంచి వరుసగా రెండేళ్ళ పాటు రికార్డుస్థాయిలో దిగుబడులు సాధించేందుకు కృషి చేశానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాసరావు, జడ్పీటీసీ ఎం.సుగుణ, మాజీ ఎంపిపి జనార్దనరావు, ఆదర్శ రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నెముక

## ఉప్పల్ నియోజకవర్గ లోక్‌సత్తా పార్టీ అభ్యర్థి : జెశ్వంత్‌రెడ్డి

ఉప్పల్ ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ విలేఖరి) : ఉప్పల్ నియోజకవర్గ లోక్‌సత్తా పార్టీ అభ్యర్థి జెశ్వంత్‌రెడ్డి పాదయాత్రలో తన ప్రచారాని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ పోలిస్ క్వాటర్స్ మొదలగు కాలనీలలో ప్రచారం జరుపుతూ ప్రజలతో మన రాష్ట్రంలో రైతులకు అన్యాయం జరుగుతుందని రైతు బిడ్డలను ఏ రాజకీయ పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని ప్రస్తుత రాజకీయం అవినీతి అక్రమాలకు పాలుపడుతుందని ఆయన దుయ్యబట్టారు. రైతులే నా సోదరులు అనే మాటాలు ప్రగల్భాలు పలుకుతారే కాని రైతు సోదరులను మరిచిపోయి ప్రవర్తిస్తున్నారని, ఈ నియోజకవర్గంలో లోక్‌సత్తా పార్టీని గెలిపిస్తే మన ఉప్పల్ రైతుల భూముల విషయం మీదనే మొట్టమొదట్టి సంతాకం పెడతానని ఆయన తెలియజేశారు. ఈ పార్టీ మనందరిది, ఈ పార్టీని మనమే గెలిపించుకోవాలి, మన రాజకీయాల్ని మనమే మెరుగు పరుచుకోవాలి అనే నినాదంతో ముందుకు పోతానని ఆయన అన్నారు.

# మహాకూటమి నేతలలో కుదిరిన రాజీ

ఉప్పల్ ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ విలేఖరి) : ఉప్పల్ నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజు గురువారం ఆయా ప్రాంతలకు చెందిన పలువురు నాయకులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజికవర్గానికి మహాకూటమి అభ్యర్థి టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముత్తిరెడ్డి యాదగిరి రెడి (నోమా) బరిలో ఉన్నారు. మహాకూటమి నేతలందరు టిఆర్ఎస్ అభ్యర్ధికి తమ పూర్తి మద్దతు తెలిపారు. టిడిపి నాయకులు బొబ్బల రమణారెడ్డి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపెద్ది సుధీర్‌రెడ్డిలు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మహాకూటమి అభ్యర్థి టిఆర్ఎస్ నాయకులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాకూటమి నేతలలో ఏర్పడిన సీట్ల సర్దుబాటుల వల్ల అదిష్టానం అదేశాల మేరకు తాము నామినేషన్లను వేశామని తిరిగి సీట్ల సర్దుబాటు ఒక కొలికి వచ్చిన మేరకు పార్టీ సూచనల మేరకు నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు వారు తెలిపారు. ఉప్పల్ మాహకూటమి నాయకులలో ఎలాంటి వ్యతిరేకత, అసంతృప్తి లేకుండా మహకూటమి అభ్యర్థి గెలుపుకు తాము కృషి చేస్తామని తెలిపారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ మహకూటమి గెలుపు తధ్యం అని సీట్ల సర్దుబాటు ఒక కొలికి వచ్చాయని అన్నారు. కూటమిలోని భాగస్వామ్య పార్టీలు టిడిపి, సిపిఐ, సిపిఎం పార్టీలు ఒకతాటిపై నడిచి మహకూటమిని ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గెలుపుకు సహకరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా నెలకొన్న నామినేషన్ల ఉత్కంఠకు నేటితో తెరపడింది. దీంతో మహకూటమి నేతల అనందానికి హద్దులు లేకుండా పోయాయి. కూటమి నాయకులు చేసిన భోజనాలు రాజీ ప్రయత్నాలు ఫలించడంతో మహకూటమి నేతల్లో విజయంపై ధీమాగా ఉన్నారు. మహకూటమి గెలుపుకు ఉప్పల్ మహాకూటమి గెలుపుకు ప్రచార కార్యక్రమాలు ఉధ్రుతం చేసేందుకు ప్రాణళికలు సిద్ధం చేస్తున్నారు.

# ప్రత్యామ్నాయ ఇంధనంగా నీరు

హైదరాబాద్ , ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : నిత్య జీవితంలో పెట్రోలు, డీజిల్ లాంటి ఇంధనాలు ఎంత అవసరమో మనందరికి తెలుసు. కానీ, ఈ ఇంధనాల వలన కాలుష్యం పెరగడమే కాక కొంత కాలం తరువాత అవి అంతరించే ప్రమాదం వుంది. దీనికి ప్రత్యామ్నాయంగా సన్ వాటర్ ఫ్యూయల్ కంపెనీ ఫౌండర్ మరియు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.బి.ఎస్.రావు నీటిని ప్రత్యామ్నాయ ఇంధనంగా తయారు చేశారు. పెట్రోల్, డీజిల్ ఇంధనాల వాడకం వలన విడుదల అయ్యే కార్బన్ డై ఆక్సైడ్ వలన కాలుష్యం పెరగడమే కాక, గ్లోబల్ వార్మింగ్ సమస్య తలెత్తుతోంది. అలాగే ఓ అంచనా ప్రకారం 2050 తరువాత భూమి మీద సాంప్రదాయ ఇంధన వనరులు అడుగంటి పోతాయి. అందుకే ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్‌ను ఇంధనంగా వాడడం వలన కాలుష్యం తగ్గించడమే కాక సాంప్రదాయ ఇంధన వనరులను రక్షించుకోవచ్చు. కాని హైడ్రోజన్‌ను నిల్వచేసి ఉపయోగించడం సాధ్యం కాదు. ఇప్పుడు ప్రొఫెసర్ ఎం.బి.ఎస్.రావు కనుగొన్న నానో వాటర్ ఫ్యూయల్ ఫార్ములా ప్రకారం హైడ్రోజన్‌ను ఒకే సమయంలో ఉత్పత్తి చేసి ఉపయోగించవచ్చని ఆయన చెప్పారు. ప్రస్తుతం వినియోగంలో ఇంజన్‌లలో కొన్ని స్వల్ప మార్పులు చేయడం ద్వారా ఈ ఫ్యూయల్‌ను ఉపయోగించవచ్చని అన్నారు.

Owner, Publisher, Printer by Gonguluri.Venu Gopal Sharma, Printed at Bhavani Printers, Opp : Reddy College, Baglingampally, Hyderabad - 27, Published from : H.No. 2-2-1136/2/A, G-1, Shiridi Sai Residency, New Nallakunta, Hyderabad, A.P., RNI NO. 52925/94. Editor : GONGULURI. VENUGOPAL SHARMA, Ph. & Fax : 040-27201814, E-mail : Prajadarbar@yahoo.com. Prajadarbar@redifmail.com.